మరోసారి మోసపోవద్దు

- కాంగ్రెసోళ్లు ఇచ్చిన గ్యారెంటీ లేని హామీలను నమ్మకండి
- బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధిని చూసి ఓటేయండి
- చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య
- గ్రామాల్లో ఇంటింటి ప్రచారం

కుమ్మరి గూడలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే యాదయ్య

నవాబుపేట, ఏప్రిల్ 28: అమలుకు నోచుకోని హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌ను నమ్మి మరోసారి మోసపోవద్దని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఏక్‌మామిడి బంగారు మైసమ్మకు పూజలు నిర్వహించారు. అనంతరం మండల పరిధిలోని మహ్మదాన్‌పల్లి, కుమ్మరిగూడ, గేట్‌వనంపల్లి గ్రామాల్లో ఆయన ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏడో పొరపాటున అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేశారు.. మళ్లీ మోసపోకండని తెలిపారు. పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణ వాదం బలంగా వినిపించాలంటే కారు గుర్తుకు ఓటు వేసి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలని కోరారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన రైతు సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.

నాలుగు నెలలవుతున్నా...

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు నెలలవుతున్నా ఇంకా పాత పింఛన్లను ఇస్తున్నారని, పెంచి ఇస్తామని ఇచ్చిన హామీని మరిచిపోయారని ఎమ్మెల్యే యాదయ్యపేర్కొన్నారు. రూ.500లకే గ్యాస్ ఇస్తామన్నారు.. దాని ఊసే ఎత్తడం లేదన్నారు. ఈ విషయాన్ని మహిళలు గమనించి ఓటు వేయాలని సూచించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రైతు రుణమాఫీ చేసామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన కాంగ్రెసోళ్లు ఇప్పటివరకు రూపాయి కూడా మాఫీ చేయకుండా ఆగస్టులో చేస్తామని ఓట్ల కోసం కొత్త రాగం ఎత్తుకున్నారని విమర్శించారు. గ్రామాల్లో విద్యుత్ సరఫరాను కట్ చేస్తున్నారని.. కాంగ్రెస్ అంటే కటింగులు తప్ప సేవింగ్‌లు ఉండవని పాతాకాలం నాటి రోజులను కాంగ్రెస్ నాయకులే గుర్తు చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో జరిగిన అభివృద్ధి పనులను చూసి ఓటు వేయాలని ఓటర్లను వేడుకున్నారు.

పార్టీలను మారే వారిని నమ్మకండి..

ప్రస్తుతం కాంగ్రెస్, బీజేపీల నుంచి చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న ఇద్దరు వ్యక్తులు కూడా బీఆర్ఎస్ నుంచి వచ్చిన వారే అని ఎమ్మెల్యే యాదయ్య అన్నారు. వీరు ఏ పార్టీ అధికారంలో ఉంటే అక్కడ రంగులు మారుస్తూ జంపు చేస్తున్నారని, వారికి ఓటు వేస్తే రేపు మరో పార్టీలోకి మారరనే గ్యారెంటీ ఏమీ లేదన్నారు. ఇలాంటి వారికి ఓటు వేసి మోసపోవద్దని కోరారు. బీఆర్ఎస్ హయాంలో సరైన సమయానికి రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, కేసీఆర్ కిట్, బాలింతలకు పౌష్టికాహారం, బతుకమ్మ చీరలు తదితర పథకాలు అమలు చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు.

కాసాని గెలుపునకు సహకరించండి

చేవెళ్ల లోక్‌సభ ఎన్నికల బరిలో నిలిచిన కాసాని జ్ఞానేశ్వర్ గెలుపునకు అందరూ సహకరించాలని ఎమ్మెల్యే యాదయ్య కోరారు. ఈ నియోజకవర్గంలో బీసీలకు అవకాశం ఇవ్వడం హర్షణీయమన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌పై ఎంతో నమ్మకంతో బీఫామ్ ఇచ్చి బరిలో నిలిపారని అందరం కలిసి ఆయనను భారీ మెజారిటీతో గెలిపిద్దామని కోరారు. గతంలో కాసాని ఉమ్మడి రంగారెడ్డి జడ్పీ చైర్మన్‌గా ఉన్న సమయంలో ప్రజలకు అందించిన సేవలను ఓటర్లకు వివరించారు.

హామీల అమలులో పూర్తిగా విఫలం

అంతకు ముందు చేవెళ్ల నియోజకవర్గ ఇన్‌చార్జి బాబురావు మాట్లాడుతూ.. రేవంత్‌రెడ్డి అధికారంలోకి రావడానికి ప్రజలను అనేక రకాలుగా మభ్యపెట్టి గద్దెనెక్కారని, ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. కేసీఆర్ సీఎంగా ఉన్న సమయంలో ఒక్కసారి కూడా గ్రామాల్లో కరెంట్ కోతలు ఉండేవి కావన్నారు. ఇప్పుడు రాత్రి సమయంలో గంటల తరబడి కోతలు విధిస్తున్నారని గుర్తు చేశారు. పెంచుతామన్న ఆసరా పింఛన్‌ను ఇంకా పెంచలేదని, మిషన్ భగీరథ నీళ్ల సరఫరాలోనూ ప్రజల నుంచి విమర్శలు వస్తున్నాయన్నారు. ఈసారి ఓటు వేసే ముందు అన్ని రకాలుగా ఆలోచించి ఓటు వేయాలని, మళ్లీ మోసపోవద్దని సూచించారు. మూడు గ్రామాల్లోనూ గ్రూపులుగా వీడిపోయి ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు జోరుగా ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కందాడ నాగిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రాంరెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు దయాకర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ప్రశాంత్ గౌడ్, ఎంపీటీసీ విజయ్ కుమార్, యూత్ నేతలు తెలుగు రాఘవేందర్, శాంతి కుమార్, వెంకట్‌రెడ్డి, కాలె రవికాంత్, పోలీస్ మహేశ్‌రెడ్డి, మాజీ సర్పంచులు పద్మాశ్రీనివాస్, డెక్క పద్మ, రత్నం, బల్వంత్‌రెడ్డి, న్యాలం విజయలక్ష్మీప్రకాశ్, బీఆర్ఎస్ బీసీ సెల్ నేత డెక్క మాణెయ్య, వికారాబాద్ కరుమ సంఘం ఉపాధ్యక్షుడు రాఘవేందర్ పాల్గొన్నారు.



గేట్‌వనం పల్లిలో ప్రచారం చేస్తున్న ఎంపీటీసీ విజయ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ప్రశాంత్ గౌడ్

ఉచిత సమ్మర్ క్యాంప్ ప్రారంభం

వికారాబాద్, ఏప్రిల్ 28 : గ్రామీణ ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల కోసం ధన్నారం (విల్)లోని స్వామి వివేకానంద గురుకుల్ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్‌లో 'పూర్ణ్ వికాస్' ఉచిత రెసిడెన్షియల్ సమ్మర్ క్యాంపును ఆదివారం ప్రారంభించినట్లు యజ్ఞ ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ యుజ్వల్‌రాజ్ తెలిపారు. ఈ క్యాంపు మే 12వరకు 15రోజుల పాటు కొనసాగుతుందన్నారు. క్యాంపులో అవుట్‌డోర్ గేమ్‌లు , ఖోఖో, వాలీబాల్, కబడ్డీ, హ్యాండ్‌బాల్, టైక్వాన్-డో, స్విమ్మింగ్ తదితర ఆటలు ఉంటాయన్నారు. ఇండోర్ యాక్టివిటీస్ టేబుల్ టెన్నిస్, చద రంగం, సైన్స్ ఆడియో-విజువల్ , యాక్టివిటీలు నేర్చుకుంటారని తెలిపారు. ఆధ్యాత్మిక విద్య, యోగా, పుస్తక పఠనం, మైండ్ మేనేజ్‌మెంట్ గేమ్‌లు, క్రాఫ్ట్, డ్రాయింగ్ తదితర వాటిని నేర్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఇంటర్ విద్యార్థికి సన్మానం

కొడంగల్, ఏప్రిల్ 28 : మున్సిపల్ పరిధిలోని బుల్కాపూర్ గ్రామానికి చెందిన కుర్వ అనిల్ కుమార్ ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. దీంతో ఆ విద్యార్థిని ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్ సన్మానించి అభినందించారు. అనిల్‌కుమార్ పరిగి పట్టణంలోని ప్రభుత్వ ఎంజేపీటీ కళాశాలలో ఎంపీసీ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. జరిగిన వార్షిక పరీక్షల్లో మొత్తంగా 466 మార్కులు సాధించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాల, కళాశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కటకం శివకుమార్, వైస్ చైర్మన్ ఉషారాణి, డీసీఎస్ఎస్ జిల్లా అధ్యక్షుడు జయతీర్థాచారి, మాజీ జడ్పీటీసీ ఏన్గల భాస్కర్, డాక్టర్ సాకేత్, రాజేందర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక..



కాంగ్రెస్‌పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

కులకచర్ల, ఏప్రిల్ 28 : మండల పరిధిలోని పీరంపల్లికి చెందిన పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారని పార్టీ మండల అధ్యక్షుడు ఆంజనేయులు, యూత్ అధ్యక్షుడు జంగయ్య తెలిపారు. పీరంపల్లికి చెందిన వివిధ పార్టీల నాయకులు రామయ్య, చంద్రయ్య, జంబు నర్సింహులు, మోత్కూర్ సాయిలు, మోత్కూర్ రమేశ్, చింటు, నందు, గోపాల్, వెంకటయ్య, సాయిలు, వెంకట్‌రాములు ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, జేఏసీ చైర్మన్ సత్యనారాయణ, రవి, మురళీకృష్ణ, విఠల్‌నాయక్, మక్బూల్, బక్కని శ్రీనివాస్, నాగరాజు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుడిపై దాడి

కొడంగల్, ఏప్రిల్ 28: స్థానిక మున్సిపల్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న కార్మికుడు మల్లప్పపై పట్టణానికి చెందిన కొందరు యువకులు అకారణంగా దాడి చేసి గాయపరిచారు. ఈ ఘటనపై ఆదివారం బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉద్యోగులకు భరోసా కల్పించాలని మున్సిపల్ ఉద్యోగులు కోరారు.

పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న మున్సిపల్ ఉద్యోగులు

గాయపడిన మల్లప్ప

బీజేపీ గిరిజన మోర్చా అధ్యక్షుడిగా రాజునాయక్



నియామక పత్రాన్ని అందుకుంటున్న రాజునాయక్

కులకచర్ల, ఏప్రిల్ 28 : బీజేపీ గిరిజన మోర్చ మండల ఉపాధ్యక్షుడిగా ఘనాపూర్ గ్రామ పంచాయతీ గోప్యనాయక్‌తండాకు చెందిన నేనావత్ రాజునాయక్ ఎన్నికయ్యారు. ఆదివారం ఘనాపూర్ గోప్యనాయక్‌తండాలో బీజేపీ సీనియర్ నాయకులు ఘనాపురం వెంకటయ్యగౌడ్, కులకచర్ల మాజీ సర్పంచ్ సౌమ్యావెంకట్‌రాంరెడ్డి, ఘనాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ విజయలక్ష్మీ వేణుగోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో రాజునాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పలువురు రాజునాయక్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు గాదె మహిపాల్, బీజేపీ నాయకులు వార్ల ఆంజనేయులు, శ్రీనివాస్, హన్మంతు, దండు ఆంజనేయులు. వెంకటేశ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నేడు బీఆర్ఎస్ ప్రచారం

బషీరాబాద్, ఏప్రిల్ 28 : మండలంలో సోమవారం పార్లమెంట్ ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సిరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ అభ్యర్థి తరపున మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ఎన్నికల ప్రచారం (స్ట్రీట్ కార్నర్ మీటింగ్) చేయనున్నట్లు తెలిపారు. ఉదయం 7 గంటలకు ఏకాంబరి రామలింగేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచరానికి శ్రీకారం చుట్టనున్నట్లు పేర్కొన్నారు. ప్రచార కార్యక్రమ వివరాలు..ఉదయం 8 గంటలకు నీళ్లపల్లి, 9:45 మైల్వార్, 11 గంటలకు దామర్చేడ్, సాయంత్రం నాలుగు గంటలకు బషీరాబాద్, ఆరు గంటలకు జీవన్గి గ్రామాల్లో ప్రచారం నిర్వహించనున్నారు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని పేర్కొన్నారు

స్నాచింగ్ ఫోన్లు.. సూడాన్‌కు..

ముంబై విమానాశ్రయం అడ్డాగా..
సెల్‌ఫోన్ ఎక్స్‌పోర్టు దందా
దేశ వ్యాప్తంగా నెట్‌వర్క్
జగదీశ్ మార్కెట్ అడ్డాగా
నకిలీ ఫోన్ల కొనుగోలు

సిటీబ్యూరో, ఏప్రిల్ 28 (నమస్తే తెలంగాణ): స్నాచింగ్ చేసిన సెల్‌ఫోన్లను తక్కువ ధరకు జగదీశ్ మార్కెట్‌లో కొనుగోలు చేస్తున్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి సూడాన్‌కు పంపిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఒక్కోసారి వెయ్యి, రెండు వేల ఫోన్లను ఒకేసారి ముంబై పోర్టు నుంచి అడ్డదారిలో సూడాన్ దేశానికి బాక్స్‌లో దాచి కంటైనర్ల ద్వారా తరలిస్తున్నారు. ఇటీవల సౌత్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అంతర్జాతీయ సెల్‌ఫోన్ చోరీ రాకెట్‌ను వెలుగులోకి తెచ్చి.. 12 మంది స్వదేశీయులు, ఐదుగురు సూడాన్ దేశస్తులను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి 703 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ సెల్‌ఫోన్లు సూడాన్ దేశస్తులకు ఎలా వస్తున్నాయి.. సూడాన్ దేశస్తులు ఎలా వాటిని తమ దేశానికి తరలిస్తున్నారు.. అనే అంశంపై పోలీసులు లోతుగా దర్యాప్తు చేయడంతో విస్తుపోయే విషయాలు బయటకు వచ్చాయి.

సికింద్రాబాద్ తాడ్‌బన్‌కు చెందిన మహ్మద్ ముజమిల్ అలియాస్ ముజ్జు, అతడి స్నేహితుడు సయ్యద్ అబ్రార్‌తో పాటు మరో 10 మంది కలిసి ఓ ముఠాగా ఏర్పడ్డారు. ఈ ముఠాలో కొంతమంది సెల్‌ఫోన్లు దొంగిలించగా.. మరికొందరు దొంగిలించిన ఫోన్లను జగదీశ్ మార్కెట్లో విక్రయిస్తున్నారు. ఈ ముఠా రాత్రి సమయంలో ఒంటరిగా వెళ్తున్న వారిని లక్ష్యంగా చేసుకొని, వారి చేతిలో ఉండే సెల్‌ఫోన్లను లాక్కుని పారిపోతుంది. ఇదిలా ఉండగా.. బిజినెస్ వీసాపై భారత్‌కు వచ్చిన సూడాన్ దేశానికి చెందిన ఖలీద్ అదెనబాగి మహ్మద్ అల్బద్వి మాసబ్‌ట్యాంక్‌లో సెల్‌ఫోన్ దుకాణాన్ని నిర్వహిస్తున్నాడు. అతడు వీసా గడువు పూర్తయిన సూడాన్‌కు చెందిన మరో నలుగురితో కలిసి ముఠాను ఏర్పాటు చేశాడు.

తక్కువ ధరకు కొంటూ..!

నేడు చాలా మంది రూ.15 వేల నుంచి 20 వేలు.. అంతకంటే ఎక్కువ విలువైన ఫోన్లనే కొనుగోలు చేస్తున్నారు. నేరగాళ్లు కొట్టేసిన ఫోన్లలో చాలా వరకు బ్రాండెడ్ ఫోన్లు ఉంటున్నాయి. స్నాచింగ్ చేసిన సెల్‌ఫోన్లను విక్రయించేందుకు నేరగాళ్లు జగదీశ్ మార్కెట్‌కు వెళ్లగానే.. అక్కడ ఈ ఫోన్లు కొనుగోలు చేసే ముఠాలు ఉంటున్నాయి.

సెల్‌ఫోన్ విలువ రూ.15 వేలు ఉంటే, దానిని రూ.5 వేల నుంచి 7 వేల వరకు స్నాచర్స్ విక్రయిస్తున్నారు. ఈ ఫోన్లను రూ.7 నుంచి 9 వేల వరకు సూడాన్ దేశస్తులకు ముఠా సభ్యులు విక్రయిస్తున్నారు. సూడాన్ దేశస్తులు ఇక్కడ కొనుగోలు చేసిన ఫోన్లను.. ఒక లాట్‌గా తయారు చేస్తున్నారు. సూడాన్ ముఠా.. దేశ వ్యాప్తంగా దొంగిలించిన ఫోన్లను కొనుగోలుచేసే నెట్‌వర్క్‌ను నిర్వహిస్తున్నది. దీంతో 10 నుంచి 15 రోజుల వ్యవధిలోనే 1000 ఫోన్ల నుంచి 2000 వేల కంటే ఎక్కువగానే ఫోన్లు జమ చేస్తున్నారు. ఈ ఫోన్లను ముంబై విమానాశ్రయం ద్వారా అడ్డదారిలో సూడాన్ దేశానికి తరలిస్తున్నారు.

ఎక్స్‌పోర్టు ముసుగులో..!

సూడాన్ దేశం నుంచి చాలా మంది బిజినెస్ వీసాపైనే వస్తున్నారు. సూడాన్ దేశానికి చెందిన ఖలీద్ కూడా బిజినెస్ వీసాపైనే వచ్చాడు. స్నాచింగ్ చేసిన సెల్‌ఫోన్లను మాసబ్‌ట్యాంక్‌లోని తన రూమ్‌లోనే నిలువజేశాడు. ఆ ఫోన్లను ప్యాక్‌చేసి, రోడ్డు మార్గంలో వాటిని ముంబైకి తరలిస్తారు. ముంబై పోర్టు లో తమకున్న పరిచయాలతో చేపలు ఎక్స్‌పోర్టు చేసే బాక్స్‌ల మాదిరిగా ఉండే డబ్బాలలో సెల్‌ఫోన్లను దాచి, సూడాన్ దేశానికి పంపిస్తున్నారు. అధికారికంగా మాత్రం. తాము బట్టల వ్యాపారం చేస్తున్నామని చెబుతారు. వ్యాపారం ముసుగులో దేశం నుంచి సూడాన్ దేశానికి సెల్‌ఫోన్లు రవాణా అవుతున్నట్టు పోలీసులు గుర్తించారు. గత నాలుగు నెలలుగా ఈ ముఠా అపహరించిన సెల్‌ఫోన్లను సూడాన్ దేశానికి పంపిస్తున్నట్లు పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో తేలిసింది. ఈ ముఠా నెట్‌వర్క్‌పై లోతైన దర్యాప్తు చేస్తున్నారు.

విదేశీ సీసాలో.. నకిలీ సారా

మహారాష్ట్ర కేంద్రంగా.. నగరంలో జోరుగా నకిలీ మద్యం - ఇరువురి అరెస్ట్..రూ. 85.20 లక్షల సొత్తు స్వాధీనం

సిటీబ్యూరో, ఏప్రిల్ 28 (నమస్తే తెలంగాణ): మహారాష్ట్ర కేంద్రంగా నగరానికి విదేశీ ముసుగులో నకిలీ మద్యాన్ని తరలిస్తున్న మద్యం మాఫియాను శంషాబాద్ డీటీఎఫ్ అధికారులు పట్టుకున్నారు. ముఠాలోని ఇద్దరిని అరెస్టు చేసి, వారి వద్ద నుంచి రూ.85.20 లక్షల విలువ జేసే సొత్తును స్వాధీనం చేసుకున్నారు. శంషాబాద్ డీపీఈఓ కృష్ణ ప్రియ, డీటీఎఫ్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కథనం ప్రకారం.. మహారాష్ట్రకు చెందిన సామ్ గోస్వామి అలియాస్ రాహుల్ విదేశీ మద్యం ముసుగులో పెద్ద ఎత్తున నకిలీ మద్యాన్ని సరఫరా చేస్తున్నాడు. నగరానికి చెందిన ఫరూక్ ఆ నకిలీ విదేశీ మద్యాన్ని రాహుల్ వద్ద నుంచి కొనుగోలు చేసి, ప్రైవేటు ట్రావెల్ బస్సుల్లో నగరానికి తీసుకువచ్చి, ఎక్కువ ధరలకు విక్రయిస్తున్నాడు. సమాచారం అందుకున్న శంషాబాద్ డీటీఎఫ్ అధికారులు శనివారం బండ్లగూడ కాళీ మందిర్ వద్ద రూట్ వాచ్ నిర్వహించాడు. అటుగా వెళ్తున్న డాల్ఫిన్ ట్రావెల్స్ బస్సును ఆపి, తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో పెద్ద ఎత్తున విదేశీ మద్యం బయటపడింది.

ఈ మేరకు అధికారులు బస్సు డ్రైవర్ అత్తర్ మహ్మద్‌తో పాటు ఫరూక్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా.. పట్టుబడిన మద్యం నకిలీదని తేలింది. నిందితులిద్దరిని అరెస్టు చేసి, రూ. 85. 20లక్షల విలువజేసే మద్యం బాటిళ్లు, బస్సు, సెల్‌ఫోన్‌ను సీజ్ చేశారు.

PUBLIC NOTICE

The members of general public are hereby informed that our, client has entered into an agreement of sale in respect of Agricultural Land admeasuring Ac. 2-18 gts in Sy. No. 77/AA, Ac. 2-00 gts in Sy.No. 92/A2/2, and Ac. Ac. 4-12 gts in Sy.No. 92/A2 gts. totally admeasuring Ac. 8-00 gts situated at Tangellapalle Village, Kondurg Mandal, Ranga Reddy District, Telangana with its owners and possessors Sri P. Srinivas Reddy AND Smt Bharatamma and paid substantial amount towards advance sale consideration. If any member of general public has any right, title, claims or interest in respect of the said property, they are hereby called upon to furnish particulars of such claim along with copies of the documents etc., to the undersigned within a period of (7) days from the date of this publication failing which our clients shall proceed with the transaction and conclude the same and objections, if any raised subsequently will not be entertained.

Sd/- **M. Narsimha Reddy,** Advocate
M/s Ganu and Co Advocates 201-202, 3.5.874/A, Vipanchi Estates, Hyderguda, Hyderabad-500 029

క్రిప్టో కరెన్సీలో పెట్టుబడి అంటూ..

వెంగళరావునగర్, ఏప్రిల్ 28: క్రిప్టో కరెన్సీలో పెట్టుబడి పేరుతో నలుగురి నుంచి రూ.65,36,590 దోచేసి, మోసం చేసిన వ్యక్తిపై కేసు నమోదైంది. ఎస్ఆర్‌నగర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్ రెడ్డి కథనం ప్రకారం.. బీకేగూడకు చెందిన బి.విశాల్‌రాజ్ జకారియాస్, ఎం. శ్రీకాంత్, పరుచూరి రామయ్య, నవజీవన్ సికింద్రాబాద్‌లోని ఇవాంజలికల్ స్టూడెంట్స్ ఆఫ్ ఇండియాలో సభ్యులు. వీరికి 2018లో అంగూరి ప్రకాశ్ కుందర్(54) పరిచయమయ్యాడు. క్రిప్టో కరెన్సీలో పెట్టుబడులు పెడితే.. రెండేండ్లలో 248 శాతం డబ్బు వస్తాయంటూ నమ్మబలికాడు.

పెట్టుబడులు పెట్టేందుకు ఓ వెబ్‌సైట్ గురించి కూడా వివరించాడు. తన భాగస్వాములు మరో 12 మందిని పరిచయం చేశాడు. నమ్మిన బాధితులు పలు దఫాలుగా మొత్తం రూ.65,36,590 పెట్టుబడిగా పెట్టారు. ఎంతకూ రిటర్న్స్ రాకపోవడంతో పాటు విషయం కోసం బాధితులు ఆరా తీయగా.. నిందితుడు అంగూరి ప్రకాశ్ కుమార్ మొహం చాటేశాడు. చివరకు వారి వెబ్‌సైట్ కూడా పనిచేయలేదు. ఆ వెబ్‌సైట్ నకిలీదని, నిందితుడే క్రియేట్ చేశాడని గుర్తించారు. దీంతో బాధితులు నగర సీసీఎస్‌లో ఫిర్యాదు చేయగా.. ఈ నెల 22వ జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసిన సీసీఎస్ పోలీసులు.. ఆ తర్వాత కేసును ఎస్ఆర్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

భారీ శబ్దాలు.. ర్యాష్ డ్రైవింగ్

కారు డ్రైవర్‌పై కేసు నమోదు

బంజారాహిల్స్,ఏప్రిల్ 28: మితి మీరిన వేగం, భారీ శబ్దాలు వచ్చే విధంగా సైలెన్సర్లను ఏర్పాటు చేసిన కారు డ్రైవర్‌పై జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. శనివారం రాత్రి పదిన్నర సమయంలో జూబ్లీహిల్స్‌లో అత్యంత వేగంతో కారు దూసుకువెళ్లడంతో పాటు భారీ శబ్ద కాలుష్యాన్ని కలిగిస్తోందని స్థానికులు ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు కారును అడ్డుకున్నారు. అది 2008 మోడల్ హోండా సివిక్ కారు కాగా.. దానిని రీమోడలింగ్ చేయడంతో పాటు సైలెన్సర్లను, డోర్లను కూడా మార్చినట్లు గుర్తించారు. ప్రజలకు అసౌకర్యం కలిగించడంతో పాటు ర్యాష్ డ్రైవింగ్‌కు పాల్పడిన టోలీచౌకికి చెందిన డ్రైవర్ ఎండీ అనీస్ ఆథిల్‌పై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

పోలీసులకు పట్టుబడిన కారు

ముంబై పోలీసులమంటూ బెదిరించి..

రిటైర్డు ఉద్యోగి నుంచి రూ.34 లక్షలు కాజేసిన సైబర్‌చీటర్స్

సిటీబ్యూరో, ఏప్రిల్ 28 (నమస్తే తెలంగాణ): మేం ముంబై పోలీసులం.. మీ ఫోన్ నంబర్ నుంచి అసభ్యకరమైన మెసేజ్‌లు వస్తున్నాయి.. కేసు నమోదైంది.. అంటూ ఓ రిటైర్డు ఉద్యోగిని బెదిరించిన సైబర్ నేరగాళ్లు రూ.34 లక్షలు కాజేశారు. పోలీసుల కథనం ప్రకారం.. బాధితుడికి స్కైప్‌లో ముంబై.సీబీఐ.జీవోవి.ఇన్ పేరుతో స్కైప్ కాల్ వచ్చింది. వీడియో కాల్‌లో బాధితుడు మాట్లాడటం మొదలుపెట్టగానే.. పోలీసు దస్తుల్లో ఉన్న సైబర్‌నేరగాళ్లు.. అసభ్యకర మెసేజ్ వస్తున్నాయంటూ ఓ వ్యక్తి ఫిర్యాదు చేశాడు.. నంబర్‌ను పరిశీలిస్తే మీ ఆధార్ కార్డు లింక్ అయ్యింది.. మీపై కేసు నమోదైంది.. వెంటనే మీ నంబర్‌ను బ్లాక్ చేయాలి.. మీరు విచారణకు సహకరించకపోతే వెంటనే అరెస్టు చేస్తామంటూ బెదిరించారు. బాధితుడు తనకు ఎలాంటి సంబంధం లేదని చెప్పి, ఫోన్‌కాల్ కట్ చేశాడు. ఆ తర్వాత మరోసారి నేరగాళ్లు ఇచ్చిన వార్నింగ్‌కు బాధితుడు బెదిరిపోయాడు. విచారణ పూర్తయ్యే వరకు మీరు మాకు సహకరించాలంటూ.. నేరగాళ్లు సూచించారు. మొదట మీ బ్యాంకు ఖాతాల్లో ఉన్న మొత్తం నగదును ప్రభుత్వ ఖాజానకు ఆర్టీజీఎస్‌లో బదిలీ చేయాలని, విచారణ పూర్తియిన మూడు, నాలుగు రోజుల్లో మీ డబ్బు మీకు తిరిగి వచ్చేస్తుందంటూ నమ్మించారు. దీంతో బాధితుడు తన బ్యాంకు ఖాతాలో ఉన్న రూ. 34 లక్షల నగదును నేరగాళ్లు సూచించిన ఖాతాల్లోకి ఆర్టీజీఎస్ ద్వారా బదిలీ చేసుకున్నారు. ఆ తరువాత మరింత డబ్బులు డిపాజిట్ చేయాలంటూ బెదిరించారు.

NOTICE
IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT, AT: CHEVELLA.
I.A.NO.577 OF 2024
IN
O.S.NO: 217 OF 2023

Between:
1. Smt. Madhavi W/o Mr. K.Naresh D/o Mr. Gulla Mallaiah Age 26 Years, Occ: Housewife R/o H.No. 2-44, Sriram Nagar Village, Moinabad Mandal, Ranga Reddy District. ... Plaintiff

Vs

1. Smt.Gulla Amrutha W/o Sri Gulla Yadaiah Aged about 41 Years, Occ : Housewife R/o H.No.1-29, Murtuzaguda Village, Moinabad Mandal, Ranga Reddy District
2. Mr. Gulla Yadaiah S/o Sri Gulla Buchaiah Aged about 54 Years, Occ : Agriculture R/o H.No.1-29, Murtuzaguda Village, Moinabad Mandal, Ranga Reddy District
3. Mr. Ramesh Chand Bhojwani S/o Late Topandas Bhojwani Aged about 55 Years, Occ : Business R/o H.No.3-5-81, Narayanguda, Hyderabad.
4. Mr. Manoj Chawla S/o Sri Narayan Das Chawla Aged about 46 Years, Occ: Business R/o Flat No.303, Surabhi Court, Himayath Nagar, Hyderabad.
5. Mr. Bheema Rao Merugu S/o Sri Prakasa Rao Merugu Aged about 44 Years, Occ : Pvt. Employee R/o Flat No.406, North Block, Venkata Sai Nilayam, 3rd Phase, KPHB Colony, Kukatpally, Hyderabad ... Defendants

Please take notice that the above Plaintiff has filed the above suit against the defendants for partition, cancellation of Sale Deeds and Separate Possession of the property i.e. agricultural land admeasuring Ac.0.38 guntas in